# గెలుపు

పంతుల జోగారావు



"ఏవిత్యాస్యం మీ కేదో ఉత్తరం వచ్చిందండీ! ఆ డ్రాయరు మీద ఉంచాను. తీసుకోండి!" అంటూ పార్వతి వంటగది అనబడే అడకొల వాటుమంది జరిగింది. కాఫీ గ్లాసు డ్రాయరుమీద ఉంచి ఉత్తరం తీశాను. కవరు మీద అడ్రసు చూడగానే ఎవరు వ్రాశారో తెలిసిపోయింది. ఆ దస్తూరీతో గతంలో నాకు చక్కని పరిచయముంది!

"పాపం! రామారావు ఉత్తరం రాశాడే!" అని అరిచాను ఆనందం పట్టలేక. చేతులు కొంగుకి తుడుచుకుంటూ వచ్చి ద్వారాన్ని ఆనుకుని నిల్చుంది పార్వతి. ఆత్రంగా ఉత్తరం చించి చదివాను.

ముత్యాల్లాంటి అక్షరాల్లో అప్యాయంగా అర్థి రాశాడు వాడు.

"రామం అనబడే ఇడియట్కి,

ఎన్నేళ్ళయిందిరా నిన్ను చూసి! బాగున్నావా? ఈ ఇంకా అప్పటిలాగే ఉన్నావా? నువ్వు హైస్కూల్లో అందరి స్నేహితుల్ని ఏడిపించేవాడివి, కదూ!

"ఓ సారి కామేశం గాడు నిన్ను 'ఒరే, రామారావు ముద్దుగా' అని పిలిచాడని వాడ్ని క్లాసులో చితక్కొట్టావు. నిన్ను చూసినప్పుడు నాకు అదే గుర్తొస్తుంది! ఆ రోజు సాయంత్రం అంబటి సత్రం దగ్గర తీసుకొని కామేశంగాడ్ని తంతానని బెదిరించి వాడి చేత క్షమాపణ చెప్పించావు.

"నీకు గుర్తుందా? ఓ రోజు ఆయ్య కోసం నన్ను మీద చేతులు వేసుకునే కుర్రాడికి, నీకు ఎందుకో మాటా మాటా వచ్చినప్పుడు నేను ఆ కుర్రాడి పక్షం చేరి నీతో పోట్లాడి బాగా బుద్ధి చెప్పాను. నాతో మాట్లాడటం కూడా మానేశావు.

"గెలుపు వాడే అప్పుడు. మళ్ళీ ఇదా మొందు వచ్చి మాట్లాడేశావు?

"హైస్కూలులో సెక్రెటరీకి నాకు పోటీ చేసి నువ్వు చిత్తుగా ఓడిపోయావు. అప్పుడు నా మీద నీ కెంత కోపం వచ్చిందని! వరదాకోసం ఆర్భరం చేసు



ఏదో చిన్న గొడవల్లో పడి కొట్టుకోవటానికి సిద్ధపడ్డా మన్న వార్త స్కూల్లో అందరి చెవుల్లోను పడిపోయింది. అంతా వింత చూడాలని ఆశతో అయోధ్య మైదానానికి వచ్చారు.

"వింతే చూశారు!

"ఆ రోజు నీ చెయ్యి దొరకపుచ్చుకుని గట్టిగా షేక్ చేసి నీ చెవిలో ఓ విషయం చెప్పాను. అదేమిటో ఇవాళ నీకు జ్ఞాపకముందా, రామం?"

ఉత్తరం చదవటం ఆపాను. నా ఒళ్ళు ఎవరో గిలిగింతలు పెట్టినట్లయింది. కళ్లలో చిప్పిన ఆనందం వల్ల నీళ్ళు తిరిగాయి. టపటపమంటూ ఉత్తరంమీద పడ్డాయి.

ఆవేళ మా దొమ్ములాట వింతగా చూదామనే ఆశతో ఉత్సాహంగా వచ్చిన విద్యార్థులందరి ముందూ నా చెయ్యి దొరకపుచ్చుకుని ఆప్యాయంగా నిమిరి . . . బలంగా షేక్ చేసి ... నా చెవిలో చెప్పిన విషయం నాకు బాగానే గుర్తుంది.

దాన్ని ఎలా మరిచిపోగలను?

"పిచ్చి రామం! ఎందుకయ్యా ఇంత కోపం? నాలో రెండున్నర ప్రాణాలు — నీలో రెండున్నర ప్రాణాలు ఉన్నాయి. పంచ ప్రాణాలూ కలిసి ఎప్పుడైనా కొట్టుకో గలవా? వాదులాడుకుంటాయా?"

అప్పుడు ఏదో అదృశ్య హస్తం నా గుండెని గిలి గింతలు పెట్టినట్లయింది. నన్ను చూసి నే నా రోజు ఎంత సిగ్గుపడ్డానని! ఆ నాటి వాడి మాటలలో సున్నిత మయిన హాస్యం నాకీనాటికీ ఆహ్లాదకరంగానే ఉంటుంది!

వాసు స్కూటరు ఎక్కి స్టార్టు చేశాడు. నేను వెళ్లి వెనక సీట్లో కూర్చున్నాను. స్కూటరు మినర్వా థియేటరు వేపు దారి తీసింది! ఈ వింత చూసి చాలా మంది విద్యార్థులు ఆశ్చర్యపోయే ఉంటారు.

కళ్లలో నీళ్ళు తిరగటం మూలంగా ఉత్తరంమీద అక్షరాలు అలుక్కుపోయినట్లయి కనిపించటంలేదు. తపతపమని రెండు మూడు సార్లు కనురెప్పల్ని ఆడించడంతో అక్షరాలు స్పష్టమయ్యాయి. పార్వతి గుమ్మం దగ్గిర నిలుచుని ఉంది. లేకుంటే చేత్తోనే తుడుచుకునే వాణ్ణి. ఉత్తరం తిరిగి చదవటం ప్రారంభించాను.

"మై డియర్ ఫెలో! సంస్కృత కళాశాలలో మామిడిచెట్లు నాకింకా గుర్తున్నాయి. ఆ పుల్ల పుల్లని కాయల్ని ఉప్పుకారంలో అద్దుకుంటే వాటి రుచినీ, ఈ తోడుదొంగల్ని గుర్తించి మందలించే వేద పండితుల్ని నే నెప్పటికీ మరిచిపోలే నోరే!

"కూడలి మధ్య ఛాతీ విరుచుకుని నిల్చున్న వస్తాదులా ఎత్తైన గంటస్తంభాన్నీ, మూడు లాంతర్ల దగ్గిర ఎనామెల్ పెయింట్‌లో ధగధగా మెరిసిపోయే మూడు సింహాల బొమ్మనీ, మ్యూజిక్ కాలేజీ ప్రశాంత వాతావరణాన్నీ ఎలా మరిచిపోగలను చెప్పు?

"రాజుగారి కోటలో మునిలి బంట్రోతు కొట్టే గంటలు నా గుండెలో ఇప్పటికీ ప్రతిధ్వనిస్తూ ఉంటాయి. . .

"అబ్బ! రాత్రి అప్పుడే రెండయింది. ఎంతకీ నిద్ర రావటం లేదు. నిన్ను ఈ క్షణంలోనే చూడాలనీ, బలంగా తనివితీరా కౌగలించుకోవాలనీ, నీతో మన చిన్న నాటి ముచ్చట్లు గంటల తరబడీ మాట్లాడుకోవాలనీ...

"ఎన్నెన్ని కోరికలు!

"ఈ ఆదివారం పూరీ ఎక్స్‌ప్రెస్‌లో విజయనగరం వస్తున్నాను. కానైతే తిరిగి సాయంత్రమే వెళ్లిపోవాలి. వ్యవధి లేదు. రాయగడలో మా పెద్దమ్మాయి ఉంది.

"ఉంటాను, మరి. మీ శ్రీమతిని అడిగానని చెప్పు. ఎలాగూ రాబోతూ కూడా ఉత్తరంలో ఎన్ని కబుర్లు చెప్పానో చూశావా?

"ఆ ఒక్క రోజు ఆనందంగా గడుపుదాం. ఏం?
—వాసు."

చివరి ఒక్క వాక్యం మాత్రం నన్ను కొంచెం కలవరపరిచింది.

"ఆదివారం నాడు వాడు వస్తాడుట, పార్వతీ!" అన్నాను. గొంతులో ఇంతకుముందున్న ఉత్సాహం నశించింది.

"అబ్బ! వాణ్ణి చూసి ఎన్నాళ్లయిందో!" అన్నాను ఉత్సాహం తెచ్చుకోడానికి ప్రయత్నిస్తూ.

పార్వతి చిన్నగా నవ్వి వంటగదిలోకి వెళ్లిపోయింది.

నేను నిట్టూర్చాను.

వాసు!

ఎన్నాళ్లకి తిరిగి కనిపిస్తున్నాడు? మే మిద్దరం ఒకళ్ల కొకళ్లం ప్రాణంలాంటివాళ్లం. అప్పు డప్పుడు ఏవో చిన్న అభిప్రాయ భేదాలు వచ్చినా, తిరిగి కలిసిపోయేవాళ్లం. అక్కన్న మాదన్న లనేవారు మమ్మల్ని.

వాసు నా రక్తం. నేను వాడి జీవం.

నేను వాడి రక్తం. వాడు నా జీవం.

వాసు బాగా కలిగి ఉన్నవాళ్ల సంతానం. డబ్బుకి కొదవలేదు. తెలివైన వాడు. స్కూల్లో అందరి అభిమానమూ చూరగొన్న విద్యార్థి.

హైస్కూలు చదువు పూర్తి కాగానే వాసు పై చదువులకోసం వాళ్ల కుటుంబం విజయనగరంనించి కాకినాడ వెళ్లిపోయింది. అక్కడే పి. యు. సి. చదివాడు. ఆపైన ఇంజనీరింగు సీటు వచ్చింది. ఏడాది చదివి మానేసి ఏదో వ్యాపారంలో పడ్డాడు. నేను ఇక్కడే ఓ ఎల్డీసీ క్లార్కుగా స్థిరపడిపోయాను. మొదట్లో


ప్రపంచ
ప్రఖ్యాతం చర్మరక్షణకు




2 సైజులలో లభిస్తుంది.

కుటికురా ఆయింట్‌మెంట్ పులిపిరి కాయలను మొటిమలను కలిగించే సూక్ష్మ క్రిములను నాశనం చేస్తుంది; దానిలోని బాగా లోతుకు చొచ్చుకొనిపోయే గుణం గల యాంటిసెప్టిక్ తైలాలు కోతలకు, గాయాలకు, కాలిన పుండ్లకు, పురుగు కాట్లకు, పగిలిన లేక పిరపిరలాడే చర్మానికి, తీట, గజ్జి మొదలగు చర్మవ్యాధులకు సత్వర ఉపశమనం కలిగిస్తాయి; అదే సమయంలో పునరుజ్జీవనం కలిగిస్తూ చర్మ ఆరోగ్యాన్ని యథాస్థితికి చేరుస్తుంది.

కుటికురా
ఆయింట్‌మెంట్

JAISONS

మా ఇద్దరి మధ్య తరుచు ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినా, దానుగావు తగ్గిపోయాయి. నా వివాహ సందర్భంగా ముహూర్తం వేళకి ఆహ్వానపత్రం వస్తే నాతో విజయనగరం రమ్మని ఎంతో చెప్పాను. తీరిక లేదని, మరోలా భావించవద్దని చెప్పి వెళ్ళిపోయాడు. ఉత్తరాలు వ్రాయటం లేదేమని మందలిస్తూ అడిగితే వాడు చెప్పిన సమాధానం నా కెప్పటికీ గుర్తుంటుంది.

"కోప్పడ కొరే! నీకు పుణ్యం ఉంటుంది. ఉత్తరాల్లో ఏముందిరా, పిచ్చివాన్నా? నా సంగతి నీకు తెలుసుగా? ఉత్తరం వ్రాయాలంటే ఊరంత బద్ధకం. పైగా, తీరికలేవన్ని వ్యాపకాలు. నువ్వే వ్రాస్తూండు. వీలయి నప్పుడంతా జవాబులిస్తాననుకో. నానించి జవాబు రాలేదని మాత్రం నువ్వు అన్యథా భావించవద్దు. . .

"మన స్నేహం కాంక్రీటుకన్నా గట్టిది. నా మంచి ఉత్తరాలు లేవని నా మీద అలిగినా, నేను లక్ష్య పెట్టను. నాకు ఓటమి, అలక రెండూ లేవుగా!" అన్నాడు.

దాదాపు ఆరేళ్ల అనంతరం అనుకోని రీతిగా ఈ ఉత్తరం!

"ఆ ఒక్క రోజు . . . ఆనందంగా ... గడుపుదాం... ఏం?"

వాను వ్రాసిన ఉత్తరంలో చివరి ముక్క పదే పదే గుర్తువచ్చి నా మనస్సు ఒక్కలా చివుక్కు మంటూంది.

వాడు బాగా కలిగి ఉన్నవాడు. నేను ... నేను ఓ పూర్ ఎల్డీసీని. నెల నెలా ఎంత సంపాదించినా, ఎంత అప్పు వాడినా చాలీచాలని సంసారాన్ని ఈదలేక బాధతో కుమిలిపోతున్న వాడిని. ముప్పయ్యేళ్ళకే ఎనభైయేళ్ల వృద్ధుడిలా నీరసంగా తిరుగుతూ రేపుని గూర్చి ఆలో చించి ఆవేదనపడుతూ అనుక్షణం తీరని దిగులుతో బెంబేలు పడిపోతున్నవాణ్ణి.

నా ఒంటినిండా నీరసం ఉంది.

మా ఇంటినిండా దరిద్రం ఉంది.

మనస్సులో భయం ఉంది.

ఊరంతా అప్పు ఉంది!

ఈ పరిస్థితులలో ఒక్కరోజే కావచ్చును — నా స్నేహితుడికి ఎలా ఆనందాన్ని ఇవ్వగలను? వాడుండేది కొన్ని గంటలు మాత్రమే! ఈలోపలనే నా అంతులేని దరిద్రాన్ని, పీల్చి పిప్పిచేస్తున్న సంసార బాధల్ని వాడికి తెలియనివ్వి, వాడి మనసుని బాధతో వికలంగా చేయటం ఎలా?

ఆకలితో అలమటిస్తున్న వాడు అన్నదానం ఎలా చేయగలడు? సంసార బాధలతో సతమతమయే నేను వానుకి ఎలా ఆనందాన్ని పంచి ఇవ్వగలను?

వాడు ఎయిర్ కండిషన్డ్ గదికి అలవాటుపడ్డవాడు. నా కొంపలోనికి గాలి చొరటానికి ఒక్క కిటికీ కూడా లేదు!

వాడు టేబిలు మీల్సుకి అలవాటుపడ్డ వ్యక్తి. సంసారం ప్రారంభించిన కొత్తలో ఈ మూల ఓ పీటచెక్క ఉండాలి, ఏమయింది చెప్మా? వాడు వివిధ భారతి కార్యక్రమాలంటే చెవి కోసుకుంటాడు!

"ఒరే, కిష్టీ! నాన్నా, నాగూ! కాస్త మీ సంగీతం ఆపండ్రా! వినలేక చెవులు హోరెత్తి పోతున్నాయి..."

నా కేడుపు వచ్చింది. బలవంతంగా ఆపుకున్నాను. భగవాన్! ఇంత అసమర్థుడిగా నన్నెందుకు పుట్టించావు?

పార్వతి నా దగ్గిరికి వచ్చి చేతిలో ఉత్తరం తీసు కుంది. ఓసారి చదివి నిట్టూర్చి [illegible] ఉంచింది. [illegible] అంది: "మీరు ... మీరు మరోలా ... అనుకోనంటే ఒక్క విషయం ... చెబుతాను..."

"చెప్పు."

పార్వతి చెప్పింది. నిజానికి నేను అది విని బావురు మని ఏడవాలి. కాని నా అశక్తత నా కన్నీళ్ళని ఎప్పుడో ఆవిరి చేసేసింది.

నేను చిన్నప్పు డెప్పుడూ స్కూల్లో నాటకా లాడ లేదు. కాని ... ఇప్పుడు ఆడక తప్పదు. నాకోసం కాదు. నా పరువుని కాపాడుకోవాలనే దురుద్దేశం నాకు లేదు. నా వాసు కోసం ... వాడు కోరుకున్న కొద్దిపాటి ఆనందం ఇవ్వటంకోసం!

అమ్మ పోయిందని పెళ్ళిగ్రాం వస్తే పార్వతి చెవుల నున్న దుద్దులు అమ్మేశాను. అప్పట్లో మరో గత్యంతరం లేకపోయింది. నాగుకి జబ్బుచేసి పీకల మీదికి వస్తే బంగారం గాజు ఒకటి తాకట్టు పెట్టక తప్పిందికాదు. దాన్ని ఈ జన్మలో మరి విడిపించుకో లేను.

రెండోది ఇప్పుడు అమ్మవలసి వస్తూంది!

లోకంలో ఉన్న ఏ మగవాడు నా అంత అసమర్థుడు కాదనిపిస్తూంది. లోకంలో ఉన్న ఏ ఆడది పార్వతి అంత మంచిది కాదనిపిస్తూంది. లోకంలో ఉన్న ఏ సంసారమూ మా అంత దరిద్రాన్ని అనుభవించటం లేదనిపిస్తూంది!

ఆ సాయంత్రానికి నా చేతిలో వంద రూపాయలు పడ్డాయి. నా మనసులో కల్లోలం కొంచెంగా తగ్గింది. మేము ఉంటూన్న వాటాను ఆనుకుని ఉంటూన్న వాటాలో ఉండే మూర్తిగారు నెలరోజుల సెలవుతో వాళ్ల గ్రామం వెళ్ళిపోయేరు. ఇంటాయన వచ్చి వైట్ వాషింగ్ చేయిస్తానని వ్రాయడం వల్ల డూప్లికేట్ తాళాలు నా చేతి కిచ్చి వెళ్లారు.

అదీ ఒకందుకు మంచిదే అయింది. మూర్తిగారికి ఫాను, రేడియో కూడా ఉన్నాయి! ఆ వాటా తలుపులు తీసి అంతా శుభ్రంచేయించాను. మా వాటా కూడా పార్వతీ, నేనూ కలిసి శుభ్రంగా సర్దాము.

భయంకరమయిన రోగంతో చాలాకాలం మంచం మీద తీసుకుని గుటుక్కుమన్న వ్యక్తి శవాన్ని చూసి ఇంట్లో వాళ్ల అంతరంగాల అట్టడుగున పొందే అను భూతి లాంటిది కలిగింది నాకు!

* * *

ఆదివారం.

బాబుకీ, పాపకీ ఉన్నవాటిలో కాస్త మంచిబట్టల్ని ఎంచి, ఉతికి ఆరవేసి ఇస్త్రీ చేయించి కట్టబెట్టింది పార్వతి. ముఖానికి కొత్తగా కొన్న పౌడరు రాసి ముస్తాబు చేసింది.

ముఖానికి పౌడరు రాస్తూ ఉంటే, అమాయికంగా కుప్పిగంతులువేస్తూ, ఎన్నడూ పౌడరు ఎరగనట్టుగా వెర్రిగా ఆనందిస్తూన్న పిల్లల్ని చూసిన నా మనసు చివుక్కుమంది. నాకు దుఃఖం గొంతు దగ్గిరికి వచ్చి గరగరలాడింది.

అవును! పిల్లకి నే నెప్పుడు పౌడరు కొన్నాను? కనీసం సినిమా అయినా చూపించానా?

## స్వాతంత్ర్య గీతిక

### సాహితి

పాడరా! ఎలుగెత్తి
స్వాతంత్ర్య జయగీతి!
గుండె గుండెను వ్రాత్య
మూర్తి — జెండా కీర్తి!

హృదయ రాజ్యమునందు
దేశభక్తిని నింపి
సత్యపథమందు స్వా
తంత్ర్య రథమును నడిపి

'ఐక్య భావము'న 'సహ
జీవనమ్ము'ను గరపి
దేశ మందున సౌఖ్య
శాంతులను నెలకొల్పి

త్యాగమూర్తుల దివ్య
వాణి హృదిలో నిల్ప
సరిగమల సమ భావ
తంత్రులను శ్రుతి కలిపి

పాడరా! ఎలుగెత్తి
స్వాతంత్ర్య జయగీతి!
నిలపరా! జగమందు
నీ జాతి ఘన కీర్తి!!

ఈ ద్వారానికి తల కొట్టుకు చచ్చిపోతే?. . . కాని ... కాని. . . ఇవాళ రైలులో నా ప్రాణం వస్తూంది, మరి! ఎదరింటి హావాక్షిని బతిమాలుకొని అడిగి తీసుకున్న టెరికాటన్ చీరమీద పసుపు పచ్చటి రుబీ జాకెట్ వేసుకుని, జడలో ఇన్ని మల్లెలు దోపుకుని పార్వతి ముస్తాబయింది.

నా కళ్ళు చెమ్మగిల్లాయి. నాకు తెలుసును . . . పార్వతి మనసులో చాలా బాధపడుతూంది. కాని నా ఆనందంకోసం దాన్ని బయటికి వ్యక్తం చేయలేదు. భగవాన్! నాకేమీ ఇవ్వకపోయినా ఇంత మంచి భార్యని ఇచ్చినందుకు ఎంతో కృతజ్ఞుణ్ణి.

రిక్షా చేయించుకుని స్టేషనుకి వెళుతున్నప్పుడు వీథిలో అంతా విచిత్రంగా చూడటం గమనించినప్పుడు నా గుండె ఎవరో ఇనప తొడుగులతో పిండినట్లయింది.

హైదరాబాదు నుండి ఎక్స్‌ప్రెస్ వచ్చింది. ఫస్ట్ క్లాసు రిజర్వేషను వేపు పార్వతీ పిల్లలతో సహా దారితీశాను. వాసు దిగలేదు. ఆత్రంగా అటూ ఇటూ చూశాను. రెండో తరగతివేపు పరిగెత్తాను. అందులో ఉంటాడా? ఉహూ! వాసు మొదటి తరగతికి తప్ప మరి దేనికీ టిక్కెట్టు కొనడే! అయినా అనుమానం పీకుతూ ఉంది. కంపార్టుమెంటులోనికి తొంగిచూశాను.

వాసు ఒ౦పించలేదు.

"ఏమండీ! ఆయన వచ్చారా?"

"లేదు, పార్వతీ!"

"అంతా చూశారా?"

"చూశాను."

"అన్ని పెట్టెలూ చూడరాదూ?"

వెర్రి నవ్వొకటి నవ్వేను. "లేదు .. వాడు ఫస్టు క్లాసుకో తప్ప వేనిలోనూ ఎక్కడు — వెదకటం వృథా ప్రయాసే." నిరాశగా పిల్లలతో కదిలిపోతూ ఉంటే వెనక నుంచి చప్పట్లు వినవచ్చాయి. ఆత్రంగా వెనుదిరిగి చూశాను. సామానుతో సహా ఓ మూడో క్లాసు పెట్టె దగ్గిర నిల్చుని ఉన్నాడు వాసు. నాకు ఆశ్చర్యం వేసింది. భయం కూడా వేసింది. వాసు . . . వాసు . . . ఈ పెట్టె ఎక్కాడేం? అదేమిటి! నిండు టెరిలిన్ సూట్‌లో లేడేం! ఆ చేతికి వాచీ... ఉంగరం... ఏమీ లేవేం! చవకరకం నారగుడ్డలలో ఎంత దీనంగా ఉన్నాడో!

నా గుండె చెరువయిపోతూంది. మెదడు బరువెక్కిపోతూంది. జూదానికి, త్రాగుడుకి, ముండలకి ఖర్చు చేసి ఆస్తి నంతటినీ హారతికర్పూరంలా ఆహుతి గావించిన వాళ్లని నే నెరుగుదును. గుర్రప్పందాలలో చిత్తయిపోయిన గొప్ప ధనవంతుల్ని నేను చూశాను. ఏవో గొడవలలో వ్యాపారంలో నష్టం వచ్చి చితికిపోయిన వారిని గురించి నాకు తెలుసును.

నా వాసు ... నా ప్రాణం ... నా వాసు కూడా! భగవాన్! కదులుతూన్న బండికింద తల పెట్టాలని పించింది. కాని . . . కాని . . . నా ప్రాణం నన్ను కావలించుకోవాలని అంత దూరంలో ఆత్రంగా ఎదురు చూస్తూంది.

గబగబా వెళ్లాను. వాసు నన్ను బలంగా కౌగలించుకున్నాడు. ఒళ్లంతా ఆప్యాయంగా నిమిరాడు. కళ్లతో నీళ్లు కురిపించాడు. చేతలతో అమృతం చిలికించాడు. వాడి బలమయిన కౌగిలిలో ఉక్కిరి బిక్కిరయిపోయాను. ఊపిరి తిరగటం లేదు. నేను వాడి మీదనించి చేతులు తీసి "ఉండు ... ఉండు" అన్నాను నెమ్మదిగా. వాసు నన్ను వదిలేశాడు. "చూశావా! నేనే గెలిచాను. నిన్నింకా వాటేసుకోవాలని ఉంది నాకు. నువ్వే ఓడిపోయి లప జయాన్ని అంగీకరించావు" అన్నాడు నవ్వి. నేనూ నవ్వేను.

ఆ తరవాత సామానులు టాక్సీలో సర్దించి ఎక్కాము. పిల్లలు టాక్సీలో వింతగా ఎగిరి గంతులు వేస్తూ ఉంటే, "మంచి చలాకీగా ఉన్నా" రని వాసు భాష్యం చెప్పాడు. వాళ్లకి అది కొత్తవల్ల కలిగిన వింత సరదా అని వాసుకి ఎట్లా చెప్పను!

మధ్యాహ్నం భోజనాల దగ్గిర రెండు, మూడు స్పెషల్సుతో పార్వతి చేసిన వంటకాలని పిల్లలు ఆత్రంగా బొక్కుతూ ఉంటే నాకు తగని సిగ్గనిపించింది. కన్న తండ్రిగా వాళ్లకి ఏ రోజయినా సంతృప్తిగా పెట్టగలిగానన్న ఆనందం నా కెందుకో కలగలేదు! వాసు కబుర్లు చెబుతూ కూర్చున్నాడు. న న్నో విషయం మాత్రం అమితంగా కలవరపరుస్తూంది. వాసు ఇంత సామాన్యంగా, ఇంత నిరాడంబరంగా ఉన్నాడేం! ఏ విపరీత పరిస్థితులలో వాసు ఇంత తక్కువ ఆర్థిక పరిస్థితికి దిగజారిపోయాడు! రాజాలాగా భాగ్యాలతో తులతూగుతూ "వడ్డించిన విస్తరి నా జీవితం" అనేలా నిశ్చింతగా ఉండే వాసు ఎంత విచిత్రంగా మారిపోయాడు! నాకు ఆందోళన ఎక్కువవుతూంది. వాసుని అడగాలనిపించింది కాని ఎందుకో అడగలేకపోయాను. వాసు ఏమీ చెప్పలేదు కూడా! నా గుండె తరుక్కుపోతూంది. నాకు ఏడుపు వస్తూంది.

అన్యమనస్కంగానే వాసుని మూర్తిగారి ఇంట్లోకి తీసుకునివెళ్లి ఫాను వేసి, రేడియో తిప్పి వివిధ భారతి పెట్టాను.

నాకు చాలా బాధగా ఉంది. నేను వాసు ఆనందిస్తాడని, నేనేదో సుఖంగా జీవనయాత్ర సాగిస్తున్నట్లుగా నాటకమాడుతున్నాను. వాసుని చూడబోతే చాలా దీనావస్థలో ఉన్నట్లు అగుపించాడు. ఒక విధంగా వాడు బాధపడతాడేమో!

ఈ ఫానూ, ఈ రేడియో, ఈ పిండివంటలూ, ఈ ఆడంబరాలూ చూసి వాడు అసూయపడక పోవచ్చును కాని...కాని...నాకే ఎందుకో ఏదో లోపం కనిపించింది.

చిరాకనిపించింది.

కళ్లలో నీళ్లు తిరిగితే ఆనందబాష్పాలని వాసుకి సంజాయిషీ ఇచ్చుకున్నాను. చిన్ననాటి ముచ్చట్లు వాసు ఉత్సాహంగానే చెప్పాడు. ఉత్సాహం తెచ్చుకుని నేనూ సంభాషణ సాగించాను.

ఆ సాయంత్రం పిల్లలకి బట్టలు, బిస్కెట్లు కొని పెట్టి బండికి బయలుదేరాడు వాసు. నేను పార్వతినీ, పిల్లల్నీ వెంటబెట్టుకుని వాసుతో స్టేషనుకి టాక్సీలో వెళ్లాను. వాసుని రైలెక్కించాను. వాడు కనుమరుగయిపోతూ ఉంటే దుఃఖం ఆగింది కాదు. రైలు పోగానే నడుచుకుంటూ ఇంటికి వచ్చేశాము!

ఇంటికి వస్తూనే మూర్తిగారి వాటా తలుపులన్నీ కసిగా దభాలున వేసి తాళం బిగించాను. ఆ తాళం నన్ను వెక్కిరిస్తూ చాలా కబుర్లు చెప్పినట్లయింది.

* * *

వాసు వెళ్లిపోయిన వారం రోజులకి నా పేర ఒక కవరు వచ్చింది. వాసు రాశాడు. ఉత్తరంలో వెయ్యి రూపాయలకు క్రాస్ చేసిన చెక్కు నా పేరుతో ఉంది.

నా చేతులు వణుకుతున్నాయి. ఉత్తరం చింపి చదివాను.

"రామం,

మన్నించు. నేను భ్రమించలేదు కాని, నీవు నన్ను భ్రమింపచేయటానికి ప్రయత్నించావు. నీ గురించి ఎప్పటికప్పుడు మన స్నేహితుడు రామగోపాలం విశాఖ నుంచి వ్రాస్తూ ఉంటాడు. తీరిక చిక్కక నీకు వ్రాయనంతే. నేను ఖరీదయిన మనిషిలాగా మీ ఇంట్లో అడుగు పెట్టకపోవటానికి ఒక్కటే కారణం ఉంది. అది, నీ ఆర్థిక స్థితిగతులు నే నెరుగుదును కనక! పూర్వం నా కంత ఆలోచించే మనసు లేదు. నే నిప్పుడు మనసుల్ని బాగా అర్థంచేసుకోగలను.

"నా దగ్గిర లక్షలు మూలుగుతున్నాయి. కాని ఖరీదయిన మనిషిగా నీ దగ్గిరికి వస్తే . . . ఎందుకో, ఏమో, నువ్వు బాధపడతావేమోననిపించింది. ఈ వెర్రి ఆలోచనే నన్నలా నిరాడంబరంగా నీ ఎదట నిలబెట్టింది.

"నేను ఊహించిన సైకాలజీలో తప్పే ఉందో, ఒప్పే ఉందో నాకు తెలియదు. వెయ్యి రూపాయలకు చెక్కు పంపుతున్నాను. దయచేసి తీసుకో. నేను జాలిపడి నీకు సహాయం చేస్తున్నా ననుకోవద్దు.

"నన్ను అర్థించిన వాళ్లందరికీ నాకు కలిగినంత ఇస్తున్నాను. నిన్ను మాత్రం దీన్ని తీసుకోమని మనఃస్ఫూర్తిగా అర్థిస్తున్నాను. నన్ను క్షమించమని మరోసారి ప్రార్థిస్తున్నాను.

"ఈ చెక్కు నీవు అంగీకరించకపోతే — నే నీ లోకంలో ఉండటాన్ని నీవు అంగీకరించక పోయినట్లే భావిస్తాను. ఉంటాను.

ఎప్పటికీ — నీ,

—వాసు."

చేతిలో ఉత్తరం కన్నీళ్లతో తడిసిపోయి ముద్దగా తయారయింది.

వణుకుతూన్న పెదిమలని గట్టిగా అదిమిపెట్టి మనసులో అనుకున్నాను. 'నువ్వే గెల్చావు, వాసూ! ఇప్పుడూ — ఎప్పుడూ కూడా గెలుపు నీదే!' అని. ★

**జవజవలాడుతున్న జవసత్వాలు** ఫోటో— డి. కె. రాజు (మెహబూబ్ నగర్)

